క్లుప్తంగా

మంత్రి రోజాను కలిసిన కలెక్టర్ కుటుంబ సభ్యులు



చిలకలపూడి(మచిలీపట్నం): రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆర్కే రోజాను కలెక్టర్ కుటుంబ సభ్యులు మంగళవారం కలిశారు. స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనేందుకు మంత్రి రోజా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు విచ్చేయగా కలెక్టర్ రాజాబాబు భార్య సుజాత, కుమార్తెలు హారిక, భానుశ్రీ, కుమారుడు సురేంద్రలు కలిశారు. రాజాబాబు కుటుంబ సభ్యులను మంత్రి రోజాకు పరిచయం చేశారు.

బాబూరావు మృతికి మంత్రి జోగి రమేష్ సంతాపం

కృత్తివెన్ను: వ్యవసాయ సలహా మండలి కృత్తివెన్ను మండల చైర్మన్ వల్లపు బాబూరావు (62) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. గరిశపూడి గ్రామానికి చెందిన బాబూరావు గతంలో గరిశపూడి పంచాయతీ సర్పంచ్‌గా నాలుగుసార్లు పనిచేశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మంత్రి జోగి రమేష్ గరిశపూడి చేరుకుని బాబూరావు మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బాబూరావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు నివాళులర్పించారు.

నిబంధనల మేరకే ఎన్నికల వ్యయం

పెడన: పెడన మండలంలో ఉప ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు ఎన్నికల సంఘం పేర్కొన్న విధంగా మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని ఎంపీడీఓ వి. రెడ్డయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదివేల లోపు జనాభా ఉన్న కొంగంచర్ల ఉప సర్పంచ్ ఎన్నికకు సంబంధించి అభ్యర్థి రూ.1.50 లక్షలు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే కాకర్లమూడిలో నాలుగో వార్డు సభ్యుని బరిలో ఉన్న అభ్యర్థులు ఒక్కో అభ్యర్థి రూ.30 వేలు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఖర్చుపెట్టిన వాటికి సంబంధించిన ఖర్చుల వివరాలు, బిల్లులు ఎన్నికలు పూర్తయిన తరువాత సమర్పించాల్సి ఉంటుందన్నారు.

ప్రతిభా పురస్కారాలు ప్రదానం

మోపిదేవి: మోపిదేవి జెడ్పీ పాఠశాలలో మాజీ సర్పంచ్ కంఠంనేని అచ్యుత రామయ్య స్మారక విద్యార్థి ప్రతిభా పురస్కారాలను మంగళవారం ప్రదానం చేశారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులు మేడికొండ మోనా (578), అర్జా అక్షయ (569), నడకుదుటి రాజేష్ (553)లకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున నగదు బహుమతిని కంఠంనేని కుటుంబ సభ్యులు అందించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు ఆర్. శిల్ప, ఆర్. కుషి, చిత్ర తేజస్వినీలకు సైకిళ్లు అందజేశారు. ఎంపీపీ రావి దుర్గావాణి, జెడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

అక్విడెక్టు పరిశీలన

మోపిదేవివార్పు(మోపిదేవి): కృష్ణానదిపై మోపిదేవి వార్పు వద్ద నిర్మించిన అక్విడెక్టు మరమ్మతులకు ఎలాంటి బిల్లులు చెల్లించలేదని ఇరిగేషన్ ఈఈ కృష్ణారావు తెలిపారు. మోపిదేవివార్పు వద్ద అక్విడెక్టును మంగళవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 2022లో అక్విడెక్టు మరమ్మతుల నిమిత్తం రెండు అంచనాలతో టెండర్లు పిలిచామన్నారు. అందులో ఒకటి రూ. 35 లక్షలు, రెండోది రూ. 19 లక్షల విలువగల టెండర్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో మొదటి దానిలో రూ. 2 లక్షలు, రెండో దానిలో రూ. 2 లక్షలకు పనులు జరిగాయని చెప్పారు. వీటికి ఇంతవరకు బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. మిగిలిన పనులు ముఖ్యంగా కాంపౌండ్ వాల్, హ్యాండ్ డ్రెయింగ్, పెయింట్స్ వేయాల్సి ఉందని వివరించారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ముందస్తుగానే వర్షాలు బాగా పడటంతో సాగు సమయంలో నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఇరిగేషన్ ఈఈ కృష్ణారావు రైతులకు సూచించారు. కాలువ చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని తెలిపారు. డీఈఈ ఆర్ రవికిరణ్, చల్లపల్లి ఏఈఈ కేపీస్ జనార్దన్ పాల్గొన్నారు.

సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథుల పాత్ర కీలకం

అవనిగడ్డ: మా నమ్మకం నువ్వే జగన్, జగనన్న సురక్ష కార్యక్రమాలు విజయవంతం చేయడంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ స్థాయి సచివాలయ కన్వీనర్ల బీమా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ మండల, గ్రామ సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులకు కల్పించిన వ్యక్తిగత బీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనివల్ల రూ.10 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా అమలులో ఉంటుందని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి భద్రత లభిస్తుందని వివరించారు. అనంతరం బీమాపై కన్వీనర్లకు అవగాహన కల్పించారు. నియోజకవర్గ పరిశీలకులు చల్లపల్లి మోహనరావు, రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, అవనిగడ్డ, కోడూరు, ఘంటసాల జెడ్పీటీసీలు చింతలపూడి లక్ష్మీనారాయణ, యాదవరెడ్డి సత్యనారాయణ, తుమ్మల మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల పతాక రెపరెపలు

- వాడవాడలా ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు
- జాతీయ పతాకాల ఆవిష్కరణ
- పలు చోట్ల సేవా కార్యక్రమాలు



బందరు మెడికల్ కళాశాలలో పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పేర్ని నాని తదితరులు

అవనిగడ్డ: స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం అవనిగడ్డ, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో వాడవాడలా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, కూడళ్ల వద్ద ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందనం చేశారు. వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రం కోసం ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని చెప్పారు. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు జరిగాయి. అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే సింహాద్రి, రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా అన్ని సేవలు గ్రామాల్లోనే అందేలా పాలన చేస్తున్నారని వివరించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే సింహాద్రి పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, అవనిగడ్డ, పులిగడ్డ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు గొరుముచ్చు ఉమా, దాసరి విజయకుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నాగాయలంకలో..

నాగాయలంక: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగాది రాఘవరాణి, జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నాగాయలంక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జె.విమలకుమారి అంబేడ్కర్, గాంధీజీ చిత్రపటాలకు నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నాగాయలంక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం.సుబ్రహ్మణ్యం జాతీయజెండా ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ వద్ద, బోస్ బొమ్మ సెంటర్‌లో ఉప సర్పంచి తలశిల నాని, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు చిట్టా సాంబశివరావు, బర్రంకుల సొసైటీలో చైర్‌పర్సన్ తోట సాయిబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్థానిక ప్రధాన కూడలిలో టైలర్స్ సంక్షేమ సంఘం వేడుక నిర్వహించింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలి..

మోపిదేవివార్పు(మోపిదేవి): దేశ స్వాతంత్య్రం కోసం ఎందరో మహనీయులు ప్రాణ త్యాగం చేశారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మోపిదేవివార్పు వద్ద గురుకుల పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని పాఠశాలలు, పీఏసీఎస్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మోపిదేవి ప్రధాన సెంటర్‌లో సర్పంచ్‌లు నందిగం మేరీరాణి, గరికిపాటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్‌బాబు, పీఏసీఎస్ చైర్పర్సన్లు రావి రాంప్రసాద్, రెడ్రౌతు వెంకట రమణ, ఆది రాంబాబు, మండల సచివాలయ కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వీర రవి పాల్గొన్నారు.

అంబరాన్నంటిన వేడుకలు..

కృత్తివెన్ను: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎంపీపీ గరుడప్రసాద్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎంపీడీఓ పిచ్చిబాబు, తహసీల్దార్ రామకోటేశ్వరరావు, ఎస్ఐ గణేష్‌కుమార్, వివిధ శాఖల మండలాధికారులు తమ తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సచివాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. యండపల్లి సచివాలయం వద్ద జరిగిన వేడుకల్లో సర్పంచ్ ప్రభుప్రసాద్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పిన్నెంటి మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా వేడుకలు..

పెడన: పెడన గూడూరు రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ బి. మహేంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. భట్ల జ్ఞానకోటయ్య జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు. పెడన శాఖ గ్రంథాలయంలో జరిగిన వేడుకలలో రౌతుల ప్రసాద్, గౌరి మాస్టారు, పాఠకులు పాల్గొన్నారు.

- మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి వాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ అచ్యుతరావు, ఎంపీడీఓ రెడ్డయ్య, ఎంఈఓ హరనాథ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదనరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొని పిల్లలకు మిఠాయిలు పంచారు.
- పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జాతిపితకు నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. సంఘ నాయకులు, ప్రముఖులు కొల్లూరి సత్యనారాయణ, మామిడి వరప్రసాద్, చిలకల బాలాజీ, జల్లూరి స్వరూప్ పాల్గొన్నారు.
- కొంకేపూడిలో సర్పంచ్ దావు బైరవలింగం, పెనుమల్లిలో సర్పంచ్ వెంకట రామానాయుడు, పలు గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.
- పెడన మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చారుమతి, వెంకట రామానాయుడు దంపతులు జెండా వందనంలో పాల్గొన్నారు. అనంతరం సిబ్బంది నూతన వస్త్రాలను బహుకరించారు.

బంటుమిల్లి మండలంలో..

బంటుమిల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వి. చినబాబు, అర్తమూరు ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ ఎం. వెంకటరమణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ఈ. సుధాకరరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎ. పైడిబాబు, ఫైర్ స్టేషన్‌లో ఆఫీసర్ జి. వెంకటేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపాల్స్ డాక్టరు ఎస్. జగన్‌మోహన్‌రావు, కృష్ణకిషోర్, బంటుమిల్లి సచివాలయాల్లో సర్పంచ్ వి. కృష్ణవేణి, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులతో కలిసి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 77 అడుగుల జాతీయ పతాకం, 2,100 గాలి బెలూన్లు, స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో బంటుమిల్లిలో ర్యాలీ నిర్వహించారు. కొమ్మారెడ్డి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు ఆకట్టుకున్నాయి. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గాంధీ మండపం, వైఎస్సార్ విగ్రహం వద్ద, రాజీవ్‌నగర్ కాలనీ వద్ద త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. బంటుమిల్లిలో 77 అడుగుల జాతీయ జెండాతో సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

చల్లపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.గోపాలకృష్ణ జాతీయ పతాకం ఎగురవేశారు. ఆర్ఐ కిరణ్, ఏఎస్ఓ అఖిలా పర్వీన్, కృష్ణమోహన్, వీఆర్వోలు జెండా వందనం సమర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట విజయ రాధిక జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ సీహెచ్.చినరాట్నాలు, ఈఓఆర్డీ అశోక్, ఎంపీటీసీలు జెండా వందనం సమర్పించారు. చల్లపల్లి పంచాయతీలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి జెండా ఎగురవేయగా, ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ దిల్‌షాద్ నజరానా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ పంచాయతీలు, పీఏసీఎస్ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, చైర్మన్లు జాతీయ పతాకాలు ఎగురవేశారు.

బందలాయిచెరువు(అవనిగడ్డ): బందలాయి చెరువు సాయి జ్ఞాన మందిరం వద్ద స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన దివ్యాంగుడు గాజుల రాముడు(రాంబాబు) జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచారు. నిర్వాహకులు సింహాద్రి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు మండలంలో..

గూడూరు: గూడూరు జెడ్పీహెచ్ఎస్‌లో జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, ఎంపీపీ సంగా మధుసూదనరావు, కేడీసీసీబీ డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావు, రైల్వే బోర్డు మెంబరు మోటేపల్లి రత్నారావు, సర్పంచు లింగం సులోచనరాణి, హెచ్‌ఎం డి. పుష్పలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఉచిత బస్సు పాస్‌లను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ వేముల సురేష్‌రంగబాబు, ఎంపీడీఈఓ సుబ్బారావు, ఎంపీటీసీ జక్కా ధర్మారాయుడు, ఎంఈఓ శేఖర్ సింగ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తరకటూరు జడ్పీహెచ్ఎస్‌లో జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్‌రంగబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ బాలికలకు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలను అందజేశారు.

స్వాతంత్య్ర శోభ..

కోడూరు: స్థానిక ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ షేక్ లతీఫ్‌పాషా, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, ఎమ్మార్సీ వద్ద జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, కోడూరు, ఉల్లిపాలెం, హంసలదీవి సచివాలయాల వద్ద సర్పంచులు వెన్నా షైనీ, వెర్రి పావని, కొక్కిలిగడ్డ భిక్షాలు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రాజేంద్రప్రసాద్, పాలకాయతిప్ప మెరైన్ స్టేషన్ వద్ద సీఐ పవన్ కిషోర్, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద డీఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అధికారి పుష్పవతి జాతీయ పతాకాలను ఎగురవేశారు. పీఏసీఎస్ కార్యాలయాలపై సంఘ చైర్‌పర్సన్లు పరిశె మాధవరావు, కటకం కుటుంబరావు, చిట్టిప్రోలు బ్రహ్మారావు, తోట లక్ష్మీనాంచారమ్మ, లాల్‌బహదూర్‌శాస్త్రి, బావిశెట్టి పులేంద్రరరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. వీటితో పాటు మండలంలోని ఐదు జెడ్పీ పాఠశాలలు, 41 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల వద్ద స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వనాథపల్లి పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను అందించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి కొండవీటి వెంకటకుమారి, ఎంపీడీఓ పాండురంగరావు, ఈఓపీఆర్డీ నాగవేణి, ఎంఈఓ టీవీఎం రామదాసు, ఈఓ యలవర్తి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పీఎంసీ కమిటీ చైర్మన్లు నాయకులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో..

చిలకలపూడి(మచిపట్నం): జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

కోనేరుసెంటర్: మచిలీపట్నంలోని మెడికల్ కళాశాలలో ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) జాతీయజెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమారి, వైస్ ప్రిన్సిపాల్ డి. ఆశాలత తదితరులు పాల్గొన్నారు. కృష్ణా యూనివర్సిటీలో వీసీ జ్ఞానమణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం. రామిరెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ వైకే సుందరకృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. బాపిరెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పి. జాషువా జాతీయజెండాను ఎగురవేశారు. అడిషనల్ ఎస్పీ శ్రీహరిబాబు, ఏఆర్ ఎస్పీ ప్రసాద్, బందరు డీఎస్పీ మాధవరెడ్డి, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.



జాతీయజెండాను ఎగురవేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

మెరుగైన సేవలు అందిస్తాం..

మచిలీపట్నంటౌన్: స్థానిక ప్రభుత్వ జిల్లా సర్వజన ఆస్పత్రిలో ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, మరిన్ని వసతులు కల్పించేందకు కృషి చేస్తున్నామన్నారు. ఆస్పత్రిలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రమేష్‌కుమార్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. కోనేరుసెంటర్ స్థూపం వద్ద, నగర పాలక సంస్థ కార్యాలయంలో మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతితో కలిసి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం సిబ్బంది, సచివాలయాల సెక్రటరీలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, కార్పొరేటర్లు చిటికిన వెంకటేశ్వరమ్మ, జోగి చిరంజీవి, రాసంశెట్టి వాణిశ్రీ, శ్రీరాం చిన్నా, ఐనం తాతారావు, పల్లి శేఖర్, షేక్ ముంతాజ్‌బేగం, కో-ఆప్షన్ సభ్యురాలు మట్టా తులసి, వైఎస్సార్ సీపీ డివిజన్ల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు. స్థానిక పోర్టురోడ్‌లోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం వద్ద ఆ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు ఎండీ సద్రుద్దీన్ ఖురేషి ఆధ్వర్యంలో ముస్లింలు జాతీయ పతాకాలతో నగరంలో ర్యాలీ నిర్వహించారు. కృష్ణాజిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీస్ సంఘ కార్యాలయం వద్ద జ్యూయలరీ పార్కు మేనేజింగ్ డైరెక్టర్ పంచపర్వాల సత్యనారాయణ, మల్కాపట్నంలోని అరబిక్ మోడ్రన్ ఎడ్యుకేషన్ స్కూల్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ షేక్ అచ్చేబా, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జీలు బూరగ రామారావు, షేక్ మహమ్మద్ సాహెబ్, స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ముస్తాఫా మదని, గురువులు పాల్గొన్నారు. సచివాలయ కార్యాలయాలు, పాఠశాలల వద్ద కార్పొరేటర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



అవనిగడ్డలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి, కడవకొల్లు



జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ జాషువా



నాగాయలంకలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎంపీపీ రాఘవరాణి, జెడ్పీటీసీ బుచ్చిబాబు



మోపిదేవి గురుకుల పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు



కృత్తివెన్నులో జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతున్న ఎంపీపీ గరుడప్రసాద్



పెడనలో జెండాను ఎగురవేసి జాతిపితకు నివాళులర్పిస్తున్న జోగి రాజీవ్, నాగకుమారి తదితరులు



పెడన ఎంపీడీఓ కార్యాలయంలో జెండా వందనంలో పాల్గొన్న ఎంపీపీ వాణి తదితరులు



బంటుమిల్లిలో గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ చినబాబు



బంటుమిల్లిలో 77 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న సెయింట్ జాన్స్ విద్యార్థులు



చల్లపల్లిలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ కోట విజయ రాధిక



గూడూరు జెడ్పీహెచ్ఎస్‌లో జెండా వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు



కోడూరులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచి, ప్రజాప్రతినిధులు, అధికారులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కోనేరుసెంటర్: జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మచిలీపట్నం నిర్మల హైస్కూల్ ప్రథమ బహుమతి, గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ద్వితీయ బహుమతి, మల్లవోలు జిల్లా పరిషత్ హైస్కూల్ తృతీయ బహుమతి గెలుచుకున్నాయి. విజేతలకు మంత్రి ఆర్కే రోజా, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ పి. జాషువా బహుమతులను అందజేశారు. జేసీ అపరాజితసింగ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, ఏఎస్పీ శ్రీహరిబాబు, ఏఆర్ ఏఎస్పీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







సంక్షేమ సారథి సీఎం జగన్

పేర్నికిట్టు

మచిలీపట్నంటౌన్: అన్ని వర్గాలకు పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ సారథిగా పేరొందారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. 3వ డివిజన్‌లో కార్పొరేటర్, డెప్యూటీ మేయర్ శీలం భారతితో కలిసి ఆయన మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేర్నికిట్టు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పేదలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. మాజీ కౌన్సిలర్లు శీలం బాబ్జీ, చిటికిన నాగేశ్వరరావు, గాజుల భగవాన్, నాయకులు పాల్గొన్నారు.